ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.14.07.2026 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ లో అతిపెద్ద గ్లోబల్ టెక్స్ టైల్ ఈవెంట్ భారత్ టెక్స్ 2026 ఈ రోజు న్యూఢిల్లీలో ప్రారంభమైంది.
2. భారత్, బ్రిటన్ మధ్య కుదిరిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం రేపటి నుండి అమలులోకి రానుంది.
3. ప్రపంచం - ప్రస్తుతం పెరుగుతున్న ఘర్షణలు, అస్థిరతను ఎదుర్కొంటోందని, అందువల్ల ఐక్యరాజ్యసమితి పాత్ర గతంలో కంటే ఇప్పుడు మరింత కీలకంగా మారిందని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు.
4. ఫిఫా ప్రపంచకప్‌లో భాగంగా ఈ రోజు రాత్రి అమెరికాలోని డల్లాస్ స్టేడియంలో జరగనున్న మొదటి సెమీఫైనల్‌లో ఫ్రాన్స్ - స్పెయిన్‌తో తలపడుతుంది.

---------------------------------

## TEXTILE EXPO - BHARAT TEX

భారత్ లో అతిపెద్ద గ్లోబల్ టెక్స్ టైల్ ఈవెంట్ **భారత్ టెక్స్ 2026** ఈ రోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభమైంది. కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఈ నాలుగు రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. టెక్స్ టైల్స్, ఫ్యాషన్, సుస్థిరత, సాంకేతికత, ఆవిష్కరణలు, పెట్టుబడులు, అంతర్జాతీయ వాణిజ్యంలో ఎదుగుతున్న భారత్ ప్రపంచ నాయకత్వాన్ని ఈ కార్యక్రమం ప్రదర్శిస్తోంది. ఈ ఎక్స్ పో - తయారీదారులు, ఎగుమతిదారులు, గ్లోబల్ కొనుగోలుదారులు, పెట్టుబడిదారులు, విధానకర్తలు, అంతర్జాతీయ ప్రతినిధులు, కళాకారులు, స్టార్టప్‌లు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చింది.

భారత్ టెక్స్ 2026 మూడవ ఎడిషన్‌లో దాదాపు ఏడు వేల మంది కొనుగోలుదారులు, 20 వేలకు పైగా టెక్స్‌టైల్ ఉత్పత్తులు ప్రదర్శితమవుతున్నాయి. ఈ ఈవెంట్‌లో 14 దేశాలకు చెందిన అంతర్జాతీయ ప్రదర్శనదారులు పాల్గొంటున్నారు.

**NSD**

**------------------------------**

**INDIA - UK FTA**

భారత్, బ్రిటన్ మధ్య కుదిరిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం రేపటి నుండి అమలులోకి రానుంది. ఈ ఒప్పందం ద్వారా, యూకే మార్కెట్లోని 99 శాతం భారతీయ ఎగుమతులకు సుంకం లేని ప్రవేశం లభిస్తుంది. తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి, భారత్, బ్రిటన్ లకు ఉన్న ఉమ్మడి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. ఈ ఒప్పదం వల్ల 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు అయి 100 బిలియన్ యూఎస్ డాలర్లకు చేరుతుందని భావిస్తున్నారు.

**NSD**

**------------------------------**

**SCINDIA-BSNL**

2026-27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయంలో తాత్కాలికంగా దాదాపు 10 శాతం వృద్ధిని నమోదు చేసిందని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన బిఎస్ఎన్ఎల్ సమీక్ష, ప్రణాళికా సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత ఏడాది మొదటి త్రైమాసికం ముగిసే సమయానికి ఈ ఆదాయం నాలుగు వేల 17 కోట్ల రూపాయలుగా ఉండగా, ఈ ఏడాది అది నాలుగు వేల 418 కోట్ల రూపాయలకు చేరుకుందని, అంటే 401 కోట్ల రూపాయల ఆదాయం పెరిగిందని ఆయన వివరించారు.

**NSD**

**------------------------------**

**SC-AVIATION RULES**

దేశంలోని పౌర విమానయాన రంగాన్ని ఆధునీకరించే లక్ష్యంతో తీసుకువచ్చిన భారతీయ వాయుయాన్ అధినియమ్ 2024 చట్టం కింద రూపొందించిన నిబంధనలను రెండు వారాల్లోగా రికార్డుల్లో ఉంచాలని సుప్రీంకోర్టు - కేంద్రాన్ని ఆదేశించింది. ఒక పిల్ పై విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం.. ఈ నిబంధనలను కోర్టుకు సమర్పించాలని కేంద్రాన్ని కోరింది. నిబంధనల ముసాయిదా సిద్ధంగా ఉందని, ప్రస్తుతం వాటి అనువాద ప్రక్రియ జరుగుతోందని కేంద్రం తరఫున హాజరైన న్యాయవాది చెప్పారు. ఈ నిబంధనలను పార్లమెంటు ముందు ఉంచాల్సి ఉందని న్యాయవాది తెలిపారు. కాగా, ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 3కి వాయిదా వేసింది.

**NSD**

-------------------------------

**JPC LUCKNOW**

ఒక దేశం, ఒకే ఎన్నిక ప్రతిపాదిత విధానాన్ని పరిశీలిస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ నిన్న లక్నోలో వివిధ భాగస్వామ్య పక్షాలు, నిపుణులతో చర్చలు జరిపింది. ప్రతిపాదిత ఎన్నికల సంస్కరణపై వారి అభిప్రాయాలను సేకరించేందుకు.. కమిటీ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, ముఖ్య ఎన్నికల అధికారి, బ్యాంకర్లు, న్యాయ రంగానికి చెందిన సభ్యులతో చర్చలు జరిపినట్లు కమిటీ సభ్యుడు, ఎంపీ అనురాగ్ ఠాకూర్ తెలిపారు. ఈ సందర్భంగా ఠాకూర్ మాట్లాడుతూ.. జాతీయ, రాష్ట్ర ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం వల్ల వనరులు భారీగా ఆదా అవుతాయని, తరచూ విధించే ఎన్నికల ప్రవర్తనా నియమావళి వల్ల ఏర్పడే పాలనా స్తబ్దత తగ్గుతుందని, పరిపాలన నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అంశంపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, భాగస్వామ్య పక్షాల అభిప్రాయాలను తెలుసుకునేందుకు కమిటీ ఈరోజు వారితో సమావేశం అవుతుంది.

**NSD**

------------------------------

**UNSC-INDIA**

2028-29 కాలానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వతేతర సభ్యదేశంగా ఎన్నికవ్వడం కోసం భారత్ తన ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించింది. న్యూయార్క్ లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో భారతదేశ అభ్యర్థిత్వాన్ని ప్రారంభిస్తూ.. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్.. ప్రపంచం - ప్రస్తుతం పెరుగుతున్న ఘర్షణలు, అస్థిరతను ఎదుర్కొంటోందని, అందువల్ల ఐక్యరాజ్యసమితి పాత్ర గతంలో కంటే ఇప్పుడు మరింత కీలకంగా మారిందని అన్నారు.

**S/B - JAISHANKAR**

ఐరాస ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు జరిగిన దాదాపు 50 శాంతిభద్రతల మిషన్లలో భారత్ దాదాపు మూడు లక్షల మంది సిబ్బందిని అందించినట్లు జైశంకర్ తెలిపారు. ఒకవేళ భారత్ శాశ్వతేతర సభ్య దేశంగా ఎన్నికైతే, 2028 నుండి ప్రారంభమయ్యే రెండేళ్ల కాలపరిమితిలో సేవలందిస్తుంది. భారతదేశం గతంలో భద్రతా మండలిలో ఎనిమిది సార్లు శాశ్వతేతర సభ్యదేశంగా పనిచేసింది, చివరగా 2021-22లో పనిచేసింది.

**NSD**

------------------------------

**JAISHANKAR-GUTERRES**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌తో సమావేశమయ్యారు. పశ్చిమ ఆసియా, ఉక్రెయిన్, సూడాన్‌తో సహా ప్రపంచవ్యాప్త పరిణామాలపై తాము చర్చించినట్లు డాక్టర్ జైశంకర్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు.

**NSD**

------------------------------

**RIJIJU DOHA**

ఖతార్ ఫాదర్ - అమీర్ షేక్ హమద్ బిన్ ఖలీఫా అల్ థానీ మరణం పట్ల భారత్ తరఫున సంతాపం తెలియజేయడానికి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ రోజు దోహాకు బయలుదేరారు. ఆధునిక ఖతార్ నిర్మాణంలో అల్ థానీ కీలక పాత్ర పోషించారని, ఆయన భారత్ కు మంచి మిత్రుడని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత్-ఖతార్ సంబంధాల బలోపేతానికి ఆయన చేసిన కృషికి గాను ఫాదర్ అమీర్ ఎల్లప్పుడూ గుర్తుండిపోతారని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

-------------------------------

**MORTAL REMAINS- ANDHRA**

వియత్నాంలో జరిగిన బోటు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు పర్యాటకుల పార్థివ దేహాలు ఈ ఉదయం హైదరాబాద్ చేరుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కె. శ్రీనివాస్ హైదరాబాద్ విమానాశ్రయంలో మృతదేహాలను స్వీకరించారు. బాధితుల స్వస్థలాలైన మచిలీపట్నం, హిందూపురం, కడపలకు మృతదేహాలను తరలించే ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

ఈ ఘటనలో చిక్కుకున్న రాష్ట్రానికి చెందిన ఇతర పర్యాటకులు అంతకుముందే సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారని కూడా అధికారులు ధృవీకరించారు.

**NSD**

-------------------------------

**FIFA WC S.FINAL**

ఫిఫా ప్రపంచకప్‌లో భాగంగా ఈ రోజు రాత్రి అమెరికాలోని డల్లాస్ స్టేడియంలో జరగనున్న

మొదటి సెమీఫైనల్‌లో ఫ్రాన్స్ - స్పెయిన్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి 12 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. క్వార్టర్ ఫైనల్లో మొరాకోను 2-0 తేడాతో ఓడించి ఫ్రాన్స్ సెమీఫైనల్‌కు చేరుకోగా, బెల్జియంపై 2-1 తేడాతో విజయం సాధించి స్పెయిన్ సెమీస్‌కు చేరుకుంది.

**NSD**

-------------------------------

**MORN. CRICKET- IND-ENG**

మూడు మ్యాచ్‌ల పురుషుల వన్డే క్రికెట్ సిరీస్‌లో భాగంగా బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో ఈ రోజు జరిగే మొదటి వన్డే మ్యాచ్‌లో భారత జట్టు ఇంగ్లాండ్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. గురువారం కార్డిఫ్‌లో రెండో వన్డే ఆడనుండగా, సిరీస్‌లో మూడవది, చివరి మ్యాచ్ ఈ నెల 19వ తేదీన లార్డ్స్ మైదానంలో జరుగుతుంది.

**NSD**

-------------------------------

**NEELAM DP-I 14-07-2026**

**RIJIJU DOHA**

Minister of Parliamentary Affairs and Minority Affairs Kiren Rijiju today departed for Doha to convey condolences on behalf of the Government and people of India on the sad demise of Qatar's Father Amir Sheikh Hamad bin Khalifa Al Thani. The Ministry of External Affairs said that Father Amir was instrumental in building modern Qatar and a great friend of India. It said that Father Amir will be remembered for his invaluable contribution to building India-Qatar's relationship.

**AKSHIT/1102**

**NEELAM DP-I**

**14.07.2026**

**TEXTILE EXPO - BHARAT TEX**

India's largest global textile event, Bharat Tex 2026 began at Bharat Mandapam in New Delhi today. Union Textiles Minister Giriraj Singh inaugurated the four days event. The event is showcasing India's growing global leadership in textiles, fashion, sustainability, technology, innovation, investment and international trade. It has brought together manufacturers, exporters, global buyers, investors, policymakers, international delegations, artisans, start-ups and technology providers.

Inspired by Prime Minister Narendra Modi's 5F Vision- Farm to Fibre to Factory to Fashion to Foreign, Bharat Tex 2026 has evolved into a premier global platform for business, investment, innovation, policy dialogue and strategic partnerships across the textile value chain. The third edition of Bharat Tex 2026 is witnessing participation of around seven thousand buyers and over 20 thousand textile products. International exhibitors from 14 countries are participating in the event. The event will bring together over 350 speakers including international experts, national industry leaders, policymakers and thought leaders from more than 20 countries.

**<><>ANUPAM/PHONE/DIPENDRA/1032**

**NEELAM DP-I 14-07-2026**

**INDIA - UK FTA**

The Comprehensive Economic and Trade Agreement (CETA) between India and United Kingdom will come into force from tomorrow. The landmark deal grants Indian exports zero-duty access to 99 per cent of tariff lines in the UK market. It reflects the shared commitment of India and the United Kingdom to deepen their strategic partnership and deliver prosperity for their people. The groundwork for this historic agreement was laid in May 2021 through the Enhanced Trade Partnership and the adoption of the India-UK Roadmap 2030, which set the goal of doubling trade to 100 billion US dollar by 2030. More from our correspondent.

**(V/C - DIPENDRA/AKSHIT)**

***The implementation of the India-UK trade agreement marks a major step in India's journey towards becoming a globally integrated, resilient and competitive economy. It has been designed as a people-centric agreement that delivers benefits***

***across society. With the agreement coming into force, Indian exporters will benefit from the complete elimination of UK tariffs on several key sectors. Tariffs of up to 70 per cent on processed food products, over 21 per cent on marine products, around 18 per cent on engineering goods and auto components, up to 16 per cent on leather and footwear products, around 12 per cent on textiles and clothing will be reduced to zero. This will significantly enhance the competitiveness of Indian exports in the UK market, generate new opportunities for farmers, fishermen, MSMEs and manufacturers, and strengthen India's integration into global value chains. Indian service providers in IT and IT-enabled services, financial services, healthcare, education, engineering, telecommunications and consultancy services will benefit from enhanced market access and greater regulatory certainty. With Dipendra Kumar, Akshit Vaidyan, Akashwani New Delhi.***

**<><>DIPENDRA/1139**

**TRIPTI DP-II 14.07.2026**

**FIFA WC S.FINAL**

In FIFA World Cup, France will take on Spain in the first semifinal at Dallas Stadium in Texas US tonight. The match is scheduled to begin at 12:30 AM Indian Standard Time. France will look to book their place in third consecutive FIFA World Cup final. Spain on the other hand will aim to advance into their first World Cup semi-final since lifting the trophy in 2010. France reached the semi-finals after defeating Morocco 2-0 in the quarter-finals, while Spain advanced with a hard-fought 2-1 victory over Belgium. <><><>

**RUPESH/NET/1022**

**SANJIO 13.7.26**

**SC-AVIATION RULES**

The Supreme Court today directed the Centre to place on record, within two weeks, the rules framed under the Bharatiya Vayuyan Adhiniyam, 2024, a legislation intended to modernise the country's civil aviation framework. Hearing a PIL, a bench of Justices Vikram Nath and Sandeep Mehta asked the Centre to submit the rules before the court in a

sealed cover, regardless of whether they have been laid before Parliament. The counsel appearing for the Centre informed the bench that the draft rules are ready and they are in the process of translation. The counsel said the rules have to be placed before Parliament. The top court posted the matter for further hearing on August 3. The order of the top court came on the PIL seeking a robust and independent regulator that ensures transparency and passenger protection across the civil aviation sector. The plea also sought regulatory guidelines to control the unpredictable fluctuations in airfare and ancillary charges imposed by private airlines in India.

Earlier, the Centre had told the apex court that the Ministry of Civil Aviation was actively considering the issues raised in the plea.

**<><><> PARAS/PTI/2012**

**SANJIO EP-I 13.07.2026**

**SCINDIA-BSNL**

Union Communications Minister Jyotiraditya Scindia has said that Bharat Sanchar Nigam Limited BSNL has provisionally posted around 10 per cent increase in revenue from operations in the first quarter of financial year 2026-27. Speaking to media after the Strategic Review and Planning Meet of BSNL in New Delhi today, Mr Scindia said, as far as the total revenue is concerned, directly from business operations, there is about a 10 per cent increase in revenue over last year. He said, last year, at the close of first quarter it was at four thousand 17 crore rupees and this year, it is at four thousand 418 crore rupees, an increase of 401 crore rupees.

**(BYTE: JYOTIRADITYA SCINDIA)**

The Minister said, BSNL's enterprise business segment and consumer mobility have shown growth while the consumer fixed access segment has remained almost flat. He said, BSNL's average revenue per user has provisionally increased from 100 rupees to 102.7 rupees. Mr Scindia said, BSNL is on the trajectory of growth.

**<><>ANUPAM/2006**

**TRIPTI::AARTI DP-I**

**14-07-2026**

**MORTAL REMAINS- ANDHRA**

The mortal remains of the three Andhra tourists, who lost their lives in the boat accident in Vietnam reached Hyderabad this morning. Andhra

Pradesh MSME Minister K. Srinivas received the bodies at Hyderabad airport. He supervised arrangements for transporting the bodies to the victims' native places in Machilipatnam, Hindupur and Kadapa. The State Government has said, all necessary assistance has been extended to the bereaved families and the official machinery continues to coordinate the final arrangements.

The mortal remains had reached India last night after the repatriation process was completed and were flown to Hyderabad early this morning. Union Civil Aviation Minister K. Ram Mohan Naidu coordinated with the Ministry of External Affairs, the Indian Embassy in Vietnam and Andhra Pradesh Bhavan officials to facilitate the early return of the bodies. Officials also confirmed that other tourists from state involved in the incident had returned home safely earlier.

**Allu Murali, Vijayawada, mail, 0958**

**TRIPTI MP-I 14-07-2026**

**JAISHANKAR-GUTERRES**

External Affairs Minister Dr S Jaishankar met the Secretary General of the United Nations Antonio Guterres in New York yesterday. In a social media post, Dr Jaishankar said, they discussed global developments, including of West Asia, Ukraine and Sudan. They also recognized the strength of India - UN cooperation. Dr Jaishankar is in New York to lead the India campaign for a non-permanent seat in the United Nations Security Council for the 2028-29 term.

**PRIYA/0627**

**UNSC - INDIA**

India has officially launched its campaign for election as a non-permanent member of the United Nations Security Council (UNSC) for the 2028-29 term. Launching India's candidature at the UN Headquarters in New York, External Affairs Minister Dr. S. Jaishankar said the world is facing growing conflict and instability, making the role of the United Nations more critical than ever.

**[S/B-S JAISHANKAR ON INDIA - 30 SECS ]**

Highlighting India's credentials, Dr. Jaishankar said India has contributed nearly three lakh personnel to about 50 UN peacekeeping missions since the organisation's inception.

India has previously served eight terms as a non-permanent member of the Security Council, most recently in 2021-22.

**JPC LUCKNOW**

The Joint Parliamentary Committee (JPC) examining the proposed 'One Nation, One Election' framework today held discussion with various stake holders and experts from various fields in Lucknow. The committee is on a two-day visit to state as part of its nationwide consultations.

Committee member and BJP Lok Sabha MP Anurag Thakur said that the committee held discussions with senior state government officials, the Chief Electoral Officer, bankers, and members of the legal fraternity to gather their views on the proposed electoral reform.

Mr. Thakur said that during the discussiona he emphasised that simultaneous elections will result in huge savings of resources, minimise policy paralysis caused by frequent Model Code of Conduct periods, and ensure greater governance continuity.

Tomorrow, the committee is scheduled to meet representatives from political parties and other political stakeholders to seek their opinions on the concept of simultaneous elections across the country.

The consultations are part of the JPC's ongoing efforts to gather feedback from different sections of society before finalising its recommendations on the proposed "One Nation, One Election" initiative.